నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
21 ఆగస్టు 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# మేనేజ్‌మెంట్ కోర్సులకు గేట్‌వే 'క్యాట్'

## సికింద్రాబాద్ ఆర్‌ఆర్‌బీ పరిధిలో ఖాళీల సంఖ్య: 79



**క్యాట్... దేశంలో క్రేజీ ఉన్న పరీక్షల్లో ఒకటి. దీనిలో మంచి స్కోర్ సాధించినవారు జాతీయస్థాయిలో మేనేజ్‌మెంట్ విద్యకు పేరుగాంచిన ఐఐఎం లేదా ప్రముఖ బిజినెస్ స్కూళ్లలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. ఎంఎన్‌సీల ప్రభావంతో మేనేజ్‌మెంట్ కోర్సులకు డిమాండ్ పెరిగింది. కేవలం ఫ్రెషర్స్ కాకుండా ఎక్స్‌పీరియన్స్‌డ్ పర్సన్స్ కూడా దీనిపట్ల ఆసక్తి చూపిస్తున్నారు. దీనికి కారణం ఉన్నతోద్యోగాలతోపాటు ఆకర్షణీయమైన జీతభత్యాలు అందించే ఉద్యోగాలు ఈ కోర్సుల వల్ల లభించడం. ఏటా జాతీయస్థాయిలో నిర్వహించే కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్) ప్రకటన విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా....**

**క్యాట్**

- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే కామన్ అడ్మిషన్ టెస్ట్‌నే క్యాట్ అంటారు. పలు రకాల మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో ఈ పరీక్షను నిర్వహిస్తారు. ఈ స్కోర్ ఏడాదిపాటు వ్యాలిడిటీ కలిగి ఉంటుంది.

**క్యాట్‌తో ప్రవేశాలు కల్పించే సంస్థలు – కోర్సులు**

- దేశవ్యాప్తంగా ఉన్న 21 ఐఐఎంలతోపాటు పలు ఇతర డీమ్డ్, ప్రముఖ బీ స్కూల్స్‌లో మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశాలు కల్పిస్తారు.

**దేశవ్యాప్తంగా ఉన్న ఐఐఎం క్యాంపస్‌లు**

- అహ్మదాబాద్, ముంబై, అమృత్‌సర్, బెంగళూరు, బోధ్ గయా, కోల్‌కతా, ఇండోర్, జమ్మూ, కాశీపూర్, కోజికోడ్, లక్నో, నాగ్‌పూర్, రాయ్‌పూర్, రాంచీ, రోహతక్, సంబల్‌పూర్, షిల్లాంగ్, సిర్మోర్, తిరుచిరాపల్లి, ఉదయ్‌పూర్, విశాఖపట్నం.

**ఎవరు అర్హులు?**

- కనీసం 50 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. లేదా డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

**నోట్:** ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులు డిగ్రీలో 45 శాతం మార్కులతో ఉత్తీర్ణులైతే సరిపోతుంది.

**పరీక్ష విధానం**

- కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో పరీక్ష ఉంటుంది.
- పరీక్షలో మొత్తం మూడు విభాగాలు ఉంటాయి.
- సెక్షన్–1లో వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్ నుంచి ప్రశ్నలు ఇస్తారు.
- సెక్షన్–2లో డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్ నుంచి ప్రశ్నలు ఇస్తారు.
- సెక్షన్–2లో క్వాంటిటేటీవ్ ఎబిలిటీ నుంచి ప్రశ్నలు ఇస్తారు.

**ఐఐఎంలు ఆఫర్ చేస్తున్న కోర్సులు**

- పీజీపీ, పీజీపీ–ఎఫ్ఏబీఎం, ఈపీజీడీబీ–ఏబీఏ, ఎంబీఏ, ఎంబీఏ–బిజినెస్ అనలిటిక్స్, ఎంబీఏ–హెచ్ఆర్ఎం, ఎమ్మెస్సీ ఇన్ డేటా సైన్స్ (ఎంఎస్‌డీఎస్ఎం)– ఈ కోర్సును ఐఐటీ రోపర్‌తో కలిసి ఐఐఎం అమృత్‌సర్ అందిస్తుంది. ఎంబీఏ (డిజిటల్ బిజినెస్ మేనేజ్‌మెంట్, హాస్పిటల్ అండ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్), ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ, పీజీపీడబ్ల్యూఈ, ఈ–ఎంబీఏ, ఎంబీఏ (బిజినెస్ అనలిటిక్స్), పీజీపీఎంసీఐ తదితరాలు

**నోట్:** వీటితోపాటు ఫెలో ప్రోగ్రామ్స్ ఇన్ మేనేజ్‌మెంట్ (ఎఫ్‌పీఎం)–పీహెచ్‌డీ కోర్సులను కూడా ఐఐఎంలు అందిస్తున్నాయి.

**ఐఐఎంలో ప్రవేశాలు**

- క్యాట్–2024 స్కోర్‌తోపాటు ఆయా ఐఐఎంలో గ్రూప్ డిస్కషన్, రిటన్ ఎబిలిటీ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులకు ప్రవేశాలు కల్పిస్తాయి.
- రాష్ట్రంలో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్



**ముఖ్యతేదీలు**

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: సెప్టెంబర్ 13
పరీక్ష తేదీ: నవంబర్ 24
వెబ్‌సైట్: https://iimcat.ac.in